క్లుప్తంగా

గీత కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



రవికుమార్‌గౌడ్‌ను సత్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హుడాకాంప్లెక్స్: సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారుడు పల్లె రవికుమార్‌గౌడ్ తెలంగాణ గీత కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం సరూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో మహేశ్వరం నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, గడ్డిఅన్నారం డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జక్కుల శ్రీశైలంయాదవ్, ఎల్‌బీనగర్ నియోజకవర్గ నాయకులు ఆనంద్‌గౌడ్, బాలగౌడ్, జయశంకర్‌గౌడ్, ఐలయ్య యాదవ్, అశోక్‌గౌడ్ ఆయనను సన్మానించినవారిలో ఉన్నారు.

పరస్పర అవగాహనతో అభివృద్ధి: చైర్మన్ అబ్దుల్లా



రోడ్డు పనుల ప్రారంభిస్తున్న అబ్దుల్లా సాది

పహాడీషరీఫ్: బీఆర్‌ఎస్, మజ్లిస్ పరస్పర అవగాహనతో జల్‌పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి సాధ్యమవుతుందని జల్‌పల్లి చైర్మన్ అబ్దుల్లా సాది తెలిపారు. ఎర్రకుంటలోని వార్డు–27లో రూ.37.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఆయన స్థానిక బీఆర్‌ఎస్ కౌన్సిలర్ నూరా ఎక్బాల్ ఖలీఫాతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సి పాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికే పూర్తయిన ప్రధాన రహదారులతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మంత్రి సబితారెడ్డి ఎప్పటికప్పుడు చొరవ తీసుకుంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమన్నారు.

రిసోర్స్ పర్సన్స్ సేవలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే

ఎల్‌బీనగర్: కరోనా సమయంలో రిసోర్స్ పర్సన్స్ ఎనలేని సేవ చేశారని, ఇంటింటికీ తిరిగి ప్రజకు మహమ్మారిపై అవగాహన కలిగించారని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కొనియాడారు. శనివారం ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 50 మంది రిసోర్స్ పర్సన్స్‌కు డ్రెస్ కోడ్ ఉన్న చీరలను అందజేశారు. రిసోర్స్ పర్సన్స్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కూడా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. హస్తినాపురం కార్పొరేటర్ సుజాతా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ములేసిపోతోంది..!

- నిలిచిన వండర్‌లా–ఆర్‌సీఐ రోడ్డు విస్తరణ పనులు
- కంకర, ధూళితో వాహనదారుల అవస్థలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

తుక్కుగూడ: గ్రామీణ ప్రాంతాల్లోని లింకురోడ్ల అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల ఆర్‌సీఐ సీపీడీసీ నుంచి ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డు వండర్‌లా వరకు ఉన్న రోడ్డును అభివృద్ధి చేయడానికి సంకల్పించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సీఆర్‌ఎఫ్ నిధులు నుంచి రూ.9.4 కోట్లను ఆర్‌అండ్‌బీ శాఖ మంజూరు చేసింది. ఈ రోడ్డు నిర్మాణ పనులకు గత ఏడాది డిసెంబర్ 22న విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి శంకుస్థాపన చేశారు.

నిలిచిపోయిన పనులు

రోడ్డు విస్తరణ పనులను మొదట్లో హడావిడి చేసి పనులు ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ రోడ్డును చదును చేసి మట్టి, కంకర వేశాడు. కంకర వేసినా కొద్ది రోజులకే పనులు నిలిపేశాడు. నిత్యం వందలాది మంది వాహనదారులు ఈ రోడ్డుపై నగరానికి రాకపోకలు సాగిస్తుంటారు. కంకర రోడ్డు పూర్తిగా దుమ్ము, ధూళి వెదజల్లడంతో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. దుమ్ము ధూళితో ఆయా గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రారంభం కాని సైడ్‌డ్రైన్..

ఈ రోడ్డు పూర్తిగా రావిర్యాల పెద్ద చెరువు కట్ట దిగువ భాగంలో ఉండడంతో చెరువు నీరు జాలుపారి రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో నూతనంగా వేసే రోడ్డు దెబ్బతిన్నకుండా చెరువు కట్ట దిగువ భాగంలో సైడ్‌డ్రైన్ ఏర్పాటు చేయాలని అధికారులు ప్రణాళిక తయారు చేశారు. కానీ, రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైన ఇంత వరకు సైడ్‌డ్రైన్ పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు స్పందించి త్వరగా రోడ్డు పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



వండలా- ఆర్‌సీఐ రోడ్డుపై మట్టి, కంకర

ప్రమాదానికి గురయ్యాను



నేను ఆర్‌సీఐ రోడ్డు ఉద్యోగం చేస్తాను. రోజు ఈ రోడ్డుపై ప్రయాణం చేసి విధులకు వెళ్తాను. రోడ్డుపై కంకర వేయడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురై గాయపడ్డాను. దీంతో నాచేతికి గాయాలయ్యాయి. వాహనదారులు ఇక్కడ నుంచి ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– ఉప్పునూతల శశికుమార్, రావిర్యాల

త్వరలో పనులు ప్రారంభం

రావిర్యాల రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయిన విషయం వాస్తవమే. రోడ్డు వేసే మధ్యమార్గంలో రెండు నూతన కల్వర్టుల నిర్మాణం కోసం పనులు నిలిపి వేశాం. త్వరలో కల్వర్టు, సైడ్‌డ్రైన్, రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమవుతాయి.

– వేణుగోపాల్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ ఇబ్రహీంపట్నం డివిజన్

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు

మంత్రి సబితారెడ్డి



బగంగ్‌పేట్: అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి సబితారెడ్డి

బడంగ్‌పేట్: ప్రత్యేక నిధులతో నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్నామని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. శనివారం బడంగ్‌పేట కార్పొరేషన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా మంత్రి సబితారెడ్డి హాజరయ్యారు. కార్పొరేషన్ పరిధిలోని 20, 21, 23, 28, 31, 32 డివిజన్ల పరిధిలో రూ.9.10 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డివిజన్‌ను ఒక ప్రాతిపాదికన తీసుకుని సౌకర్యాల కల్పనకు అడుగులు వేస్తున్నామని అన్నారు. కనీస సౌకర్యాల కల్పన కోసం కార్పొరేషన్ నిధులతో పాటు ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని రెండు మున్సిపల్ కార్పొరేషన్‌లు, రెండు మున్సిపాలిటీల్లో రూ.2 కోట్లతో మోడ్రన్ దోభీఘాట్ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. పట్టణీకరణ పెరిగిపోతుండటంతో అన్ని రకాల కూరగాయాలు, మాంసం, వస్తువులు ఒకే దగ్గర దొరికేలా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే బడంగ్‌పేట్, మీర్‌పేట్, తుక్కుగూడ, జల్‌పల్లిలో నిర్మాణాలు చేపట్టామని పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత, కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, డీఈఈ అశోక్‌రెడ్డి, కార్పొరేటర్లు అర్జున్, సంతోషి, రమాదేవి, అనిత, సుదర్శన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రసన్న, మమత, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి చేరిక...

కందుకూరు: మహేశ్వరం మండలం నాగారంకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాండు, ఎంపీటీసీ చంద్రయ్య తదితరుల ఆధ్వర్యంలో శనివారం నాగారం గ్రామానికి చెందిన పలువురు మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి..

హుడాకాంప్లెక్స్: దేవాలయల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఐదు దేవాలయాలకు రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు గాను శనివారం బీఆర్‌ఎస్ నాయకులు మంత్రి సబితారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ పార్టీ పెద్దపీట వేస్తోందని అన్నారు. భవిష్యత్‌లో నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. బీర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంనర్సింహగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

పది, ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు మంత్రి సన్మానం



సతీష్‌చంద్రను సన్మానిస్తున్న మంత్రి సబితారెడ్డి

కందుకూరు: మండల పరిధిలోని ఆకులమైలారంకు చెందిన సతీష్‌చంద్ర ఇటీవల వెల్లడించిన ఇంటర్ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల సీఈసీలో టాపర్‌గా నిలిచాడు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సర్పంచ్ కలమ్మరాజు ఆధ్వర్యంలో శనివారం మంత్రి సబితారెడ్డి.. సతీష్‌చంద్రను సన్మానించారు. దీంతో ఆ విద్యార్థిని మంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట వార్డు సభ్యుడు అచ్చన మల్లయ్య, బండారి సువర్ణ, బీరప్ప, వెంకటరమణారెడ్డి, రావుల విఘ్నేష్ పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందించిన మంత్రి

కందుకూరు: పది ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామానికి చెందిన రావిర్యాల ప్రభుత్వ స్కూల్ విద్యార్థినులు సింధూజ, కీర్తనను విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి శనివారం అభినందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎంఈఓ కృష్ణ, హెచ్‌ఎం రఘు, గ్రామస్తులు కుమార్, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

కందుకూరు: మోడల్ స్కూల్ విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి చేయూతనందించారు. అమెరికాలోని టెక్సాస్ నగరంలో ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు జరగనున్న ఇంటర్నేషనల్ స్పేస్ డెవలప్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో పాల్గొడానికి వెళ్తున్న మహేశ్వం మోడల్ స్కూల్ విద్యార్థులకు వాసవీ గ్రూప్ మేనేజ్‌మెంట్ ద్వారా సీఎస్‌ఆర్ ఫండ్ కింద రూ.6.11 లక్షల ఆర్థిక సహాయాన్ని మంత్రి అందజేశారు. ఈ మేరకు శనివారం ప్రిన్సిపాల్ ధనుంజయ్‌కు మంత్రి తన నివాసంలో చెక్కును అందించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభ కలిగిన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

విద్యార్థులకు అభినందనలు

తుక్కుగూడ: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో రావిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సౌంకుట్ల సింధుజ, గోసుల కీర్తనలు 9.8 జీపీఏ సాధించారు. వారిని శనివారం మంత్రి సబితారెడ్డిని నగరంలోని ఆమె నివాసంలో ఘనంగా సన్మానించారు. ఎంఈఓ కృష్ణయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్య, హెచ్‌ఎం రఘు, నాయకులు బాట సురేష్, శివశంకర్, అశోక్, కుమార్, తదితరులు ఉన్నారు.

మురుగు పారుతున్నా పట్టదా?



20వ వార్డు ప్రధాన రోడ్డుపై పారుతున్న మురుగు



మధుబన్‌కు వెళ్లే రోడ్డులో..

పహాడీషరీఫ్: అధికారుల నిర్లక్ష్యం కారణంగా జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరాంకాలనీ మురుగుకు నిలయంగా మారింది. 17, 18, 19, 20 వార్డుల పరిధిలో ఉండే ఈ కాలనీలో వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు వేల సంఖ్యలో నివాసం ఉంటున్నారు. ఇటీవల ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చించడంతో ప్రధాన రహదారుల పనులు పూర్తయ్యాయి. కానీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కోట్లాది రూపాయల వ్యయంతో వెచ్చించి నిర్మించిన రహదారులపై పారుతున్న మురుగుతో అవి మూన్నాళ్లకే పాడయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. 19వ వార్డులో భారీగా పొంగుతున్న మురుగునీరు ప్రధాన రహదారిపై పారుతుండటంతో వాహనదారులకు తీవ్ర అసౌకర్యంగా మారుతోంది. ఈ నీరంతా ఓపెన్‌గా పారుకుంటూ వెళుతూ దిగువన ఉన్న ఎర్రకుంటలో కలుస్తుంది. దీంతో పాటు 20వ వార్డులో ఫిరంగి నాలా పక్కన డ్రైనేజీ పైప్‌లైన్‌లో నుంచి నీరంతా ఉబికి వస్తూ బస్తీలో ఓపెన్‌గా పారుతోంది. పేదలు నివాసం ఉండే ఈ బస్తీలో పిల్లలు మురుగులోనే ఆడుతూ అనారోగ్యానికి గురవుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించండి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

యాచారం: ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ... రైతులు ధాన్యం విక్రయించిన వెంటనే డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన బస్తాలను అందజేయాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో తూకాల్లో మోసం చేయరాదని, కొన్ని కేంద్రాల్లో తరుగు పేరుతో బస్తాకు 5 కిలోల ధాన్యాన్ని తీస్తున్నారని రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ, తాగునీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైతే భోజన ఏర్పాట్లు కూడా చేయాలని కోరారు.

కాంగ్రెస్ నేతల సంబురాలు



మహేశ్వరం: సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు



మీర్‌పేట: సంబురాలు చేసుకుంటున్న నాయకులు



కందుకూరు: టపాసులు కాలుస్తున్న నాయకులు

కందుకూరు: కర్ణాటక ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో మార్పుకు నాంది అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో మహేశ్వరంలో శనివారం ఆపార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా ఇదే తరహాలో ఫలితాలు రానున్నాయన్నారు. కార్యక్రమంలో రామకృష్ణాపురం డివిజన్ పార్టీ అధ్యక్షుడు గణేష్ నేత, నాయకులు అల్లే కుమార్, పోతర్ల తిరుపతయ్య, రాఘవేందర్‌రెడ్డి, శశికాంత్‌రెడ్డి, రాజునాయక్, చేపంగి ప్రవీణ్, పాండునాయక్, దశరథ్‌నాయక్, సేవియానాయక్, నర్సింహ, రాజు, శివ, ప్రసాద్, భిక్షపతి, ఆనంద్, యాదగిరి, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

జిల్లా కార్యాలయం వద్ద..

మీర్‌పేట: కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా శనివారం మీర్‌పేట మందమల్లమ్మ చౌరస్తాలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. కార్పొరేటర్లు కవిత, మౌనిక మాట్లాడుతూ.. కర్నాటక ఎన్నికల ఫలితాలు బీజేపీకి చెంపపెట్టన్నారు. దేశ రాజకీయాల్లో మార్పు మొదలైందని, కులాలు, మతాల పేరుతో పాలించాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. సంబరాల్లో నాయకులు సిద్దాల శ్రీశైలం, ఆల శ్రీనివాస్‌రెడ్డి, గంగమ్మ, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, పైల శేఖర్‌రెడ్డి, పరశురాం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. వైస్ ఎంపీపీ జి.శమంతప్రభాకర్ రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, పార్టీ మైనార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి మహ్మద్ అఫ్జల్‌బేగ్ ఆధ్వర్యంలో శనివారం కందుకూరు చౌరస్తాలో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎస్టీ సెల్ కార్యదర్శి ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ మండల మాజీ ప్రెసిడెంట్ శ్రీధర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజీజ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు గణేష్‌నాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు జగదీశ్, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, నాయకులు సునీల్‌రెడ్డి, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలోనూ కాంగ్రెస్‌దే విజయం..

హుడాకాంప్లెక్స్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కర్నాటక ఫలితాలే తెలంగాణలో కూడా పునరావృతం అవుతాయని కాంగ్రెస్ పార్టీ సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చిక్కుళ్ల శివప్రసాద్ అన్నారు. కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో శనివారం సరూర్‌నగర్‌లో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్నాటక రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కన్నడ ప్రజలు విద్వేష రాజకీయాలు చేసిన బీజేపీకి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టారని అన్నారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం వచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. తెలంగాణలో కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు.

ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ఉంటాం: సర్పంచ్



నూతన వధువుకు పెళ్లికానుక అందిస్తున్న గోదాదేవి, సత్యం

ఆమనగల్లు: శెట్టిపల్లి గ్రామంలో ఆడబిడ్డల పెళ్లికి అండగా ఉంటామని ఆ గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి, మండల బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఎగిరిశెట్టి సత్యం అన్నారు. ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో వధువు సంధ్యారాణి వివాహం సందర్భంగా శనివారం ఎగిరిశెట్టి గోదాదేవి, సత్యం దంపతులు రూ.10116 నగదు, చీర అందించారు. ఈసందర్భంగా గోదాదేవి మాట్లాడుతూ.. శెట్టిపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి ఆడబిడ్డల వివాహం సందర్భంగా రూ.10116 పెళ్లికానుకగా అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 62 మంది అమ్మాయిలకు పెళ్లి కానుక అందించినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, బాలయ్య, ఎల్లయ్య, జగన్, శ్రీకాంత్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: కార్యకర్తలు, వారి కుటుంబాలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెప్పారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త వెంకటయ్య ఇటీవల మృతిచెందాడు. వెంకటయ్య బీఆర్‌ఎస్ సభ్యత్వం కలిగి ఉండటంతో బీమా కింద రూ.2 లక్షలు మంజూరయ్యాయి. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం జరిగిన మృతుడు వెంకటయ్య కుమారుడు యాదగిరికి రూ.2 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ఆపత్కాలంలో కార్యకర్తలకు అండగా ఉండటానికి సభ్యత్వం తీసుకున్న ప్రతి బీఆర్‌ఎస్ కార్యకర్తకు బీమా చేశారని చెప్పారు. రాష్ట్రంలోని 60 లక్షలమంది బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు బీమా సదుపాయం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రయ్య, సుధీర్, రామస్వామి, భూపతిరెడ్డి, జంగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన అలివేలుకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.32 వేలు చెక్కును ఎమ్మెల్యే అందించారు.

కళాకారులకు ఆర్థికసాయం

తలకొండపల్లి: కనుమరుగవుతున్న కళలను ఆదరించాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంతారంలో శనివారం చెన్నకేశవస్వామి స్టేజి నాటకాన్ని కళాకారులు ప్రదర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్టేజి నాటకాలను నిర్వహించడం అభినందనీయమని ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులువరప్రసాద్‌రెడ్డి తెలిపారు. నాటకం అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాకారులకు రూ.10వేలు అందజేశారు. కళాకారులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ భవానీ, జంగయ్య, మహేశ్, మల్లేష్, రాములు, రవి, ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

‘శిశుమందిర్’కు క్రీడావస్తువుల బహూకరణ



క్రీడా సామగ్రిని ప్రారంభిస్తున్న దాత రాము

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు స్థానిక పట్టణానికి చెందిన నల్లబోలు రాము క్రీడాసామాగ్రి, వస్తువులను అందజేశారు. పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన కార్యక్రమంలో క్రీడాసామగ్రిని ఆయన అందజేశారు. శిశుమందిర్ పాఠశాలకు అవసరమైన క్రీడా సామగ్రితో పాటు వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఎలాంటి అవసరమున్నా తమను సంప్రదించాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిశుమందిర్‌పాఠశాల అధ్యక్షుడు రాము, పాఠశాల కమిటీ సభ్యులు సత్యనారాయణ, ఆనంద్, అంజయ్య, నారాయణ, కవిత, స్వాతి, జంగయ్య, నిరంజన్, మురహరి, నర్సింహ, శ్రీను, రాఘవేందర్, కుమార, ప్రభాకర్, రవీంద్రుడు పాల్గొన్నారు.